


# "కొత్త పార్టీ- పాత సవాళ్లు : తెలంగాణ రాజకీయాల్లో కవిత ప్రయాణం ఎటు?"






**1. పాంచజన్యం హామీల ఆకర్షణ జం అమలు వాస్తవాలు**

కల్వకుంట్ల కవిత ప్రకటించిన పాంచజన్యం అజెండా రాజకీయంగా బలమైన సందేశాన్ని ఇస్తోంది. ఉచిత విద్య, ఉచిత వైద్యం, రైతు సంక్షేమం, ఉపాధి, సామాజిక న్యాయంఈ ఐదు అంశాలు సమాజంలోని ప్రతి వర్గాన్నీ తాకేలా రూపొందించబడ్డాయి. ముఖ్యంగా కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, కార్పొరేట్ స్థాయి వైద్యం ఉచితంగా అందిస్తామనే హామీలు మధ్యతరగతి, పేదవర్గాలకు ఆకర్షణీయంగా ఉంటాయి.అయితే, ఇక్కడ కీలకమైన ప్రశ్నఈ హామీల అమలు సాధ్యాసాధ్యత. రాష్ట్ర ఆర్థిక స్థితి, ఆదాయ వనరులు, ఖర్చుల సమతుల్యం వంటి అంశాలు స్పష్టంగా చెప్పకుండా పెద్ద ఎత్తున సంక్షేమ హామీలు ఇవ్వడం గతంలో అనేక ప్రభుత్వాలకు భారంగా మారింది. రైతు సంక్షేమం కోసం నిరంతర మద్దతు అవసరం. అదే విధంగా 4 లక్షల ఉద్యోగాల హామీ అమలు చేయాలంటే ఖాళీలు, నిధులు, నియామక విధానాలు అన్నీ సమన్వయంతో ఉండాలి.అందువల్ల పాంచజన్యం కేవలం రాజకీయ ప్రకటనగా కాకుండా, అమలు చేయగల ప్రణాళికగా మారాలంటే దానికి స్పష్టమైన రోడ్‌మ్యాప్, ఆర్థిక వ్యూహం అవసరం. లేకపోతే ఈ హామీలు ప్రజలలో ఆశలు పెంచి, తరువాత నిరాశకు దారి తీసే ప్రమాదం ఉంది.

**2. విమర్శల రాజకీయం ప్రత్యామ్నాయం చూపించగలదా?**

కవిత తన ప్రసంగంలో ప్రస్తుత ప్రభుత్వం, ప్రతిపక్షాలు, ముఖ్యంగా కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పై తీవ్ర విమర్శలు చేశారు. ఇది రాజకీయంగా ఒక సాధారణ వ్యూహంప్రస్తుత వ్యవస్థపై అసంతృప్తిని పెంచి, కొత్త ప్రత్యామ్నాయాన్ని చూపడం. ప్రజల్లో ఉన్న అసహనం, నిరాశను తమ వైపు తిప్పుకోవడానికి ఈ విధానం సహాయపడుతుంది.కానీ విమర్శలతోనే రాజకీయ ప్రయాణం సాగదు. ప్రజలు ఇప్పుడు కేవలం తప్పులను చూపించడం కాదు, పరిష్కారాలను కోరుతున్నారు. తెలంగాణలో ఇప్పటికే బలమైన రాజకీయ శక్తులు ఉన్న నేపథ్యంలో కొత్త పార్టీకి స్థానం సంపాదించడం కష్టమైన పని. విమర్శలు తాత్కాలికంగా ఆకర్షణీయంగా ఉన్నా, దీర్ఘకాలంలో ప్రజలు ఫలితాలను మాత్రమే గుర్తుంచుకుంటారు.ఇక్కడ కవిత పార్టీకి ఉన్న ప్రధాన సవాలువిమర్శలను మించి ఒక స్పష్టమైన పాలనా దృక్పథం చూపించడం. ఉదాహరణకు, ఇళ్ల కూల్చివేతలు లేదా నిరుద్యోగ సమస్యలపై విమర్శించడం సరిపోదు; వాటికి ప్రత్యామ్నాయ విధానాలు ఏమిటి? అనే ప్రశ్నకు సమాధానం ఇవ్వాలి.అందుకే విమర్శల రాజకీయాన్ని సమర్థవంతమైన విధానాలతో మిళితం చేయగలిగితేనే ఈ పార్టీ స్థిరపడే అవకాశం ఉంటుంది.


**3. మహిళా నాయకత్వం అవకాశమా? పరీక్షనా?**

తెలంగాణ రాజకీయాల్లో మహిళా నాయకత్వం ఇంకా పరిమితంగానే ఉంది. ఈ నేపథ్యంలో కవిత ప్రవేశం ఒక కొత్త అవకాశంగా చూడవచ్చు. "అమ్మలా పాలన" అనే భావన భావోద్వేగపూరితమైనదే కాకుండా, రాజకీయంగా కూడా ప్రత్యేకతను ఇస్తుంది. ఇది ముఖ్యంగా మహిళా ఓటర్లను ఆకర్షించే అవకాశం ఉంది.కానీ నాయకత్వం వ్యక్తిగత ఇమేజ్‌తో మాత్రమే నిలబడదు. బలమైన పార్టీ నిర్మాణం, స్థానిక స్థాయి నాయకత్వం, కేడర్ శక్తిశ్రీశ్రీ ఽష్ట్రవంవ ఖతీవ ఎతీబఎఱఖశ్రీ. ఒక నాయకురాలి వ్యక్తిత్వం మొదటి దశలో ప్రజలను ఆకర్షించవచ్చు, కానీ దీర్ఘకాలంలో సంస్థాగత బలం లేకుంటే పార్టీ నిలబడడం కష్టం.అలాగే మహిళా నాయకత్వం అంటే కేవలం ప్రతీకాత్మకంగా కాకుండా, మహిళల సమస్యలపై స్పష్టమైన విధానాలు ఉండాలి. భద్రత, ఉపాధి, ఆరోగ్యం, విద్య వంటి అంశాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.కాబట్టి కవితకు ఇది ఒక పెద్ద అవకాశం అయినప్పటికీ, అదే సమయంలో ఒక పెద్ద పరీక్ష కూడా. ఈ అవకాశాన్ని ఎలా వినియోగించుకుంటారన్నదే ఆమె రాజకీయ భవిష్యత్తును నిర్ణయిస్తుంది.

**4. రాజకీయ సమీకరణాలు కొత్త పార్టీ ప్రభావం ఎంత?**

తెలంగాణలో ప్రస్తుతం మూడు ప్రధాన రాజకీయ శక్తులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కొత్త పార్టీ ప్రవేశం రాజకీయ సమీకరణాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది. ముఖ్యంగా ఓటు బ్యాంక్ విభజనపై దీని ప్రభావం కనిపించవచ్చు.కవిత పార్టీ ప్రధానంగా బీఆర్ఎస్ ఓటు బ్యాంక్‌ను ప్రభావితం చేసే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. అదే సమయంలో యువత, మహిళలు, మధ్యతరగతి వర్గాలను ఆకర్షించే ప్రయత్నం కూడా కనిపిస్తోంది.అయితే ఎన్నికల్లో విజయం సాధించాలంటే కేవలం ఒక వర్గంపై ఆధారపడటం సరిపోదు. గ్రామీణ, పట్టణ, అన్ని వర్గాల నుంచి మద్దతు పొందాలి. దీనికి బలమైన గ్రౌండ్ లెవల్ ఆర్గనైజేషన్ అవసరం.





అలాగే రాజకీయ సమీకరణాలు కేవలం సిద్ధాంతాలపై మాత్రమే కాకుండా, స్థానిక నాయకత్వం, కూటములు, ఎన్నికల వ్యూహాలపై ఆధారపడతాయి. ఈ అంశాల్లో కవిత పార్టీ ఎంతవరకు సక్సెస్ అవుతుందో చూడాలి.

**5. కొత్త రాజకీయ ప్రయాణం సవాళ్లు, అవకాశాలు**

కొత్త పార్టీ ప్రారంభించడం ఒక పెద్ద అడుగు. కానీ దాన్ని కొనసాగించడం, ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవడం ఇంకా పెద్ద సవాలు. కవిత ప్రారంభించిన ఈ ప్రయాణం ప్రారంభ దశలో ఉత్సాహభరితంగా కనిపిస్తున్నప్పటికీ, ముందున్న మార్గం సవాళ్లతో నిండినదే.మొదటగా, పార్టీకి బలమైన నిర్మాణం అవసరం. జిల్లా, మండల, గ్రామ స్థాయిలో కేడర్‌ను ఏర్పాటు చేయాలి. రెండవది, ప్రజల సమస్యలను అర్థం చేసుకొని వాటికి త్వరితగతిన స్పందించాలి. మూడవది, హామీలను అమలు చేయగల సామర్థ్యాన్ని నిరూపించాలి.ఇక రాజకీయంగా ఇతర పార్టీల నుంచి వచ్చే ప్రతిస్పందనను కూడా ఎదుర్కోవాలి. విమర్శలు, రాజకీయ దాడులు, కూటముల రాజకీయాలు.అయితే ప్రజల్లో ఉన్న అసంతృప్తి, కొత్త ప్రత్యామ్నాయం కోసం ఉన్న ఆసక్తి ఈ పార్టీకి ఒక అవకాశం. ఆ అవకాశాన్ని సమర్థంగా వినియోగించుకుంటేనే ఇది స్థిరమైన రాజకీయ శక్తిగా ఎదగగలదు.

**తెలంగాణ రాష్ట్ర సేన ఆవిర్భావం:**

తెలంగాణ రాష్ట్ర సేన ఆవిర్భావం ఒక కొత్త ప్రారంభం. కానీ ప్రతి ప్రారంభం విజయవంతం అవుతుందనే గ్యారెంటీ లేదు. ప్రజల నమ్మకం గెలుచుకోవడం, హామీలను అమలు చేయడం, బలమైన సంస్థాగత నిర్మాణం ప్రస్తుతం చూస్తే ఇది ఒక ఆశ, ఒక ప్రయోగం, ఒక రాజకీయ ప్రయత్నం. రాబోయే కాలంలో ఇది నిజమైన ప్రత్యామ్నాయంగా మారుతుందా లేదా అన్నది కాలమే నిర్ణయిస్తుంది.

**- : వార్త సంధ్య ఎడిటోరియల్**







